# జమీన్ రైతు

స్థాపకులు: నెల్లూరు వెంకటరామానాయుడుగారు

సంపాదకులు: నెల్లూరు శ్రీరామమూర్తి

Regd. No. H. NL. 10
స్థాపితం: 1930
సంపుటి: 57 సంచిక: 28
11-7-1986
శుక్రవారం
12 పేజీలు: రూపాయి


# రిజర్వేషన్ల చిచ్చు రగుల్కొల్పే ప్రయత్నం

వెనుకబడిన తరగతులకు రిజర్వేషన్ల కోటాను 44 శాతానికి పెంచుతూ ముఖ్యమంత్రి తీసుకున్న నిర్ణయం, రాష్ట్రరాజకీయాలను రానున్న కాలంలో సంక్షోభం చేస్తుందని పరిశీలకులు భయపడుతున్నారు. కేవలం మంత్రుల ఎన్నికల కోసమే ఆయన ఈ తేనెతుట్టెను కదిలించారన్నది అందరి దృఢాభిప్రాయం.

తరతరాల రిజర్వేషన్ల ధర్మమా అని తమకు విద్య, ఉపాధి అవకాశాలు కరువైపోతున్నాయని, కుంటిబలం ఎదుట తమ ప్రతిభ నిర్వీర్యమై పోతున్నదని అసంతృప్తితో కొట్టుమిట్టాడుతుండిన అగ్రవర్ణాల యువకులలో ఇది మరింత ఆవేశం పెంచింది.

రాష్ట్రంలోని ప్రతి విశ్వవిద్యాలయంలో అప్పుడే అగ్రవర్ణాల విద్యార్థులు రిజర్వేషన్ల వ్యతిరేకంగా సంఘాలు

**మా హైదరాబాదు విలేఖరి**

ఏర్పరచుకున్నారు; ఉస్మానియా, వెంకటేశ్వర విశ్వవిద్యాలయాలలో నిరసన ప్రదర్శనలుకూడా జరిగాయి. రాయలసీమలో ఈ వ్యతిరేకభావం మరింత ఎక్కువగావుందని రాజధానికి వార్తలు అందుతున్నాయి.

ప్రభుత్వంకూడా ఈ ప్రమాదకర ధోరణులను పసిగట్టకపోలేదు. ఇంటిలిజెన్స్ విభాగమంతటినీ, కాలేజీలలో విద్యార్థులనుంచి రిజర్వేషన్ల పట్ల తన విధానంపై అభిప్రాయ సేకరణ జరపడానికి తరలించారు. మిలిటెంట్ ధోరణులు కలిగిన దళితజనసంఘాలు, వివిధ రాజకీయపార్టీల విద్యార్థినాయకుల చర్యలనుకూడా జాగ్రత్తగా పరిశీలించమని ఆదేశాలు జారీచేశారట. అలాగే ప్రభుత్వం అగ్రవర్ణాలకంటే ఆందోళన కల్గి

—కొరవ 7 వ పేజీలో

# నిరాశతోనే నిష్క్రమించాడు జగ్జీవన్ రాం

జగ్జీవన్ రాం వెళ్ళిపోయారు; సెలవంటూ ఈ లోకాన్ని వదలి, శాశ్వతంగా నిష్క్రమించారు. సమాజాన్ని ఆవరించుకొనివున్న వర్ణవ్యవస్థ విషవాయుప్రభావంతో, పుక్కిరిబిక్కిరౌతున్న హరిజనులకు సమానత్వం సాధించిపెట్టాలని, గౌరవం సంపాదించాలని జీవితమంతా కలలుగన్న ఒక మహావ్యక్తి. గొప్పనాయకుడు

**సివాజి**

కన్నకలలన్నీ కల్లలుకాగా నిరాశతో, నిస్పృహతో జీవితం చాలించాడు.

అరు దశాబ్దాలు దాటిన సుదీర్ఘ రాజకీయ జీవితం ఆయనది. 30 సంవత్సరాలకుపైగా మంత్రిత్వం నెరపారు. స్వాతంత్ర్యం రావడానికి ముందే 1946 లో కేంద్రంలో ఏర్పడిన తాత్కాలిక మంత్రివర్గసభ్యుడాయన. ఆ తర్వాత నెహ్రూనుంచి చరణ్‌సింగ్‌వరకు అందరి మంత్రివర్గాలలోనూ మంత్రిత్వం నెరపారు. మధ్యలో కామరాజ్ పథకం ఫలితంగా ఏర్పడిన కొద్ది విరామం తప్ప మంత్రిత్వ వియోగంమాటా ఎదుర్కొనలేదు. అది ఆయన రాజకీయ చాణక్యానికి నిదర్శనం; సమయోచిత నిర్ణయాలకు సాదృశ్యం.



నిజానికి జగ్జీవన్‌రాం జీవితం కష్టాలకడలితో ఓటిపడిన ప్రయాణంగా ప్రారంభమైంది. చిన్నతనంలోనే ఆయన హరిజనుడుగా పుట్టినందుకు చాలా చేదు అనుభవాలే చవిచూచాడు. విద్యార్థిగా ఉంటే విద్యార్థులచేతనే అవమానితుడైనాడు; అక్షరాలా క్షురకులుకూడా ఆయనను కించపరిచారు. ఈ సంఘటనలన్నీ జగ్జీవన్‌రాంలో చిన్ననాడే బలీయమైన ప్రభావాన్ని కల్గించాయి. దళిత ప్రజానీకానికి సమాజంలో సముచితస్థానం, గుర్తింపు

—కొరవ 7వ పేజీలో

# ఇన్నాళ్లూ ప్రజలకు పెట్టేవాడు- ఇప్పుడు తానే టోపీ ధరించాడు!

ముఖ్యమంత్రి శ్రీ ఎన్. టి. రామారావు కొత్తగా టోపీపెట్టారు. తళ్ళుకెదిరే కాషాయవర్ణం గుడ్డతో, వివేకానందుడి గెటప్‌లో అందంగా అలంకరించుకున్నారు దాన్ని. నిజానికి అందులో పెద్దగా విశేషమేమీలేదు. ఇన్నాళ్ళు ప్రజలకు రకరకాల టోపీలుపెడ్తూ వినోదించేవారు; ఇప్పుడుతానే పెట్టుకున్నారు; అంతే తేడా! తాను టోపీలు పెట్టుకోవడం కూడా ఎన్టీఆర్‌కు కొత్తకాదు. ముస్లిం ప్రాంతాలలో ఎప్పుడు ఎన్నికల ప్రచారానికి వెళ్ళినా ముస్లిం టోపీతో ఫక్తు నవాబువలె దర్శనమివ్వటం ఆయన కలవాటే.

ఇప్పుడు పెట్టిన ఈ టోపీకికూడా రాజకీయమే కారణం. ఆరునెలలనుండీ తన పట్ల జనంలో ఆకర్షణ తగ్గిందని తెల్సి ఆర్కు గిలిగాపుందట. అది [illegible]. ఆమధ్య ఆయన రాష్ట్రంలోని [illegible] గిరిజన ప్రాంతాలలో పర్యటిస్తే పెద్దగా ఫలితం కన్పించలేదు. ఎంతో పూలారంచేసి, అప్పటికప్పుడు పంచకాలు ఎరవు ఎంతగా విసిరినా కొండజాతి ప్రజలలో కదలిక కన్పించలేదు. ఆ తర్వాత విశాఖపట్నం పర్యటనలోకూడా ఆయన కటువంటి అనుభవాలే ఎదురైనాయట. అసలే సినిమా నటుడు- అందులో ఇప్పుడు ప్రజాందాధిపత్యమే కావాలన్నంత రాజ్యకాంక్ష పరుడు- గ్లామర్ తగ్గిపోయిందేమోనని తెగ గింజుకున్నారట. మంత్రుల ఎన్నికలు ముంచుకొస్తున్న దశలో జనం తనని మర్చిపోతే, కొంప మునిగిపోతుందికదా!

అందుకని అనేక రాత్రులు దీర్ఘాలోచనలుచేసి, జ్యోతిష్యులతో సంప్రదించి పలురకాల పథకాలు, పన్నాగాలు పన్నారట. వాటిలో ఈవేషం మార్పు ఒకటి. ఖాదీకూడా ఒకకట్టున జరగలేదట. సినిమారంగంలో ఉద్దండులైన మేకప్ ఆర్టిస్టులను రప్పించి గ్రీన్ రూములో కూర్చొని, గంటల తరబడి రకరకాల రంగులుపూసుకొని, పలువిధాల వేషాలు వేసుకుని, చూశారట. వాటన్నింటిలోకీ ఈ వివేకానందుడి గెటప్ ఆయన కన్నులపండువలా [illegible], దాన్నే ఖాయం చేశారట. బహుశా తంత్రశాస్త్రవేత్త సినిమాలోని వెండితెరగల్గిన [illegible] చేతపట్టాడట.

ఆయన ఎత్తుగడ బాగా ఫలించింది. కొత్తరూపంలో, వెనుకబడిన తరగతుల

—కొరవ 7 వ పేజీలో


**WANTED TEACHERS**

**Webers Montessori & English Medium School**

**Mulapet - Nellore-3.**

Requires competent Teachers to Teach Maths, and Physical Science to Higher Classes. Good Salary and Service Conditions Assured.

Contact :

**The Head Master Immediately.**



అచిరకాలంలోనే అందరి మన్ననలు పొందిన

## అపెల్ టి. వి. ని

మీరూ కొనండి!




APEL T. V. A. P. Govt. Product.

— డిస్ట్రిబ్యూటర్లు :-

| | |
|---|---|
| గాయత్రి ఎలక్ట్రానిక్స్ | గాయత్రి ఎలక్ట్రానిక్స్ |
| (సూపర్ మార్కెట్ దగ్గర) | 8, G.V.S.R. Complex |
| 17/129, ట్రంకురోడ్డు, నెల్లూరు | (పాత [illegible]) |
| ఫోన్: 6273 | [illegible] నెల్లూరు |

# జనతాపార్టీ రాష్ట్ర సదస్సు, కావలి

[నెల్లూరు జిల్లా]

## జూలై 16, 17 తేదీలలో





# బహిరంగసభ

## 17వ తేది సాయంకాలం 5-30 గంటలకు
## కావలి మిషన్ స్కూల్ ఆవరణలో

కర్ణాటక ముఖ్యమంత్రి

# శ్రీ రామకృష్ణ హెగ్డే

ప్రసంగించెదరు

: ఉపన్యాసకులు :

శ్రీ పి. బాబులురెడ్డి M.P.
(ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర జనతాపార్టీ అధ్యక్షులు)

శ్రీ ఎస్. జైపాల్ రెడ్డి M.P.
(అఖిలభారత జనతాపార్టీ ప్రధానకార్యదర్శి)

శ్రీ ఎరాచెజియన్
(తమిళనాడు రాష్ట్ర జనతాపార్టీ అధ్యక్షులు)

శ్రీ మీర్ అహమ్మద్ అలీఖాన్
(రాష్ట్ర మాజీ హోం మంత్రి)

శ్రీ నాయని నర్సింహారెడ్డి MLA
(శాసనసభ జనతాపార్టీ నాయకులు)

ఇతర రాష్ట్రనాయకులు ప్రసంగించెదరు. ప్రజలు అధికసంఖ్యలో పాల్గొన ప్రార్థన.

- ఇట్లు -

కేతిరెడ్డి కోదండరామిరెడ్డి
(ఆహ్వాన సంఘ అధ్యక్షులు)

యస్. యస్. రాయలరెడ్డి
(నెల్లూరు జిల్లా జనతాపార్టీ అధ్యక్షులు)

# నెల్లూరు ముచ్చట్లు

విమర్శకుడు

## మంత్రులు

రెవిన్యూమంత్రి శ్రీ నల్లపరెడ్డి శ్రీనివాసులు రెడ్డి యథాప్రకారం జిల్లాలో పర్యటిస్తూనే వున్నారు; వరామామూలుగా శంకుస్థాపనలు, రిబ్బను కత్తిరింపులు చేస్తూనేవున్నారు.

ఎన్టీఆర్ తన మంత్రులందరినీ ఆయా శాఖల డైరెక్టరేట్లలోనే కూర్చొని పని చేయమంటున్నారట; మన మంత్రికి మాత్రం స్పెషల్ మినహాయింపుగా రెవిన్యూశాఖ కార్యాలయాలను నెల్లూరుకు మారిస్తే ఎట్లావుంటుందంటారు?

• • •

పోలీసు మంత్రి శ్రీ వసంత నాగేశ్వరరావు 9 తేదీ దుత్తలూరులో జరిగిన ఒక కార్యక్రమంలో పాల్గొని వెళ్ళారు.

• • •

చక్కెరమంత్రి శ్రీ ఫరూక్ 5 తేదీ కళాక్షేత్రంలో జరిగిన చెరకు ఉత్పత్తిదారుల సభలో, చక్కెరకంటే తీపి వాగ్దానాలు చేసిపోయారు.

## కోటయ్య హత్య కేసు త్రోసివేత

కావలి అసెంబ్లీ నియోజకవర్గం, ప్రజాస్వామ్య తెలుగుదేశం అభ్యర్థి పాలకీర్తి కోటయ్య హత్యకేసును కొట్టివేశారు. అడిషనల్ జిల్లాజడ్జి శ్రీ ఆర్. అయ్యపురెడ్డి 8 తేదీ ఈకేసుపై తీర్పు చెప్తూ,నిందితులు ఐదుగురూ నిర్దోషులుగా భావిస్తూ, కేసుత్రోసివేశారు.

గతసంవత్సరం ఫిబ్రవరి 28 తేదీ అర్ధరాత్రి కావలి ట్రంకురోడ్డుకో జరిగింది దారుణహత్య. అప్పటికి ఎన్నికల వ్యవధి ఐదురోజులేవుంది. భాస్కరరావు పార్టీ అభ్యర్థియైన కోటయ్య రాత్రి 12 గంటలప్పుడు ప్రచారం ముగించుకునివచ్చి, రోడ్లో నిలబడి వున్నప్పుడు, కర్రెద్దుల జయపాల్, అతని అనుచరులు మరికొందరువచ్చి కత్తులతో తలాఒకపోటు పొడిచి పారిపోయారని ప్రాసిక్యూషన ఆరోపణ.

అర్ధరాత్రి సమయమైనా ఎలక్షన్ల సందర్భాలలో ఆ ప్రాంతమంతా జనం తిరుగుతూనే వుండినారట; అందరి కళ్ళ ఎదుట అందరూ చూస్తుండగానే జరిగిపోయిందట ఈ దారుణం.

అయితే పోలీసుఅధికారులు ఇంత బహిరంగంగా జరిగిన హత్య కేసును నిరూపించలేకపోయినట్టుంది; సరైన సాక్ష్యాలు కూడా సేకరించలేకపోయినట్టుంది,ప్రధాన సాక్షిఅయిన చల్లా శ్రీనివాసులుఅనే టీషాపు యజమాని చెప్పిన సాక్ష్యమే. పోలీసు నివేదికలకు విరుద్ధంగా వుండిందంటే. ఇక ఈ కేసులో వారెంత సమర్థతతో పనిచేశారో అర్థం చేసుకోవచ్చు. శ్రీనివాసులు, కోటయ్య నడుమున వుండిన కత్తితోనే నిందితులు అతడ్ని పొడిచారని చెప్తే, పోలీసులు మాత్రం వేరేకత్తి హత్యకు వాడారని చెప్పారట. ఈ దారుణాన్ని కళ్ళారా చూచిన కోటయ్య బంధువు మొగిలి బాలకృష్ణయ్య స్టేట్మెంట్ను కూడా పోలీసు రికార్డు చేయలేదట. హత్య అర్ధరాత్రి జరిగితే, ఉదయం 8 గంటల వరకు ఎఫ్. ఐ. ఆర్ రాయలేదట; హత్య జరిగింది స్టేషనుకు ఐదు గజాలదూరంలోనే! సాక్ష్యాలు బలహీనం కావడంతో, ప్రాసిక్యూషన వాదం గాల్లో ఎగిరిపోయింది.

ఈ కేసులో నిందితులందరూ ప్రఖ్యాతులే. ప్రస్తుతం తెలుగుదేశానికి ముఖ్య కార్యకర్తలుకూడా. వీరూ వారు- కర్రెద్దుల జయపాల్, కర్రెద్దుల డేవిడ్, గుంటిరెడ్డి మాలకొండయ్య, గుర్రం కొండ భాస్కర్, పిట్ల చిట్టిబాబు.

ఈ కేసులో ప్రాసిక్యూషన పక్షంగా అడిషనల్ పి పి శ్రీ పి. బలరామయ్య; డిఫెన్సుతరపున శ్రీ వి. అనంతరామయ్య వాదించారు.

ఇంత పబ్లిక్గా జరిగిన హత్యల కేసు సాక్ష్యాలు సేకరించలేని అసమర్థులుగా పోలీసు పేరుపడితే, ఇక వారంటే హంతకులకు భయం, సామాన్యుల ప్రాణాలకు రక్షణ ఎక్కడినుంచి వస్తాయి?

## పి. పి., జి. పి.

పబ్లిక్ ప్రాసిక్యూటర్గా శ్రీ కె. వి. రమణయ్య, గవర్నమెంటు ప్లీడరుగా శ్రీ పి. సుందరరామరెడ్డి నియమించబడినారని అధికార సమమైన అనధికారవార్త.

అనధికార వార్త అని ఎందుకు అనవలసి వస్తున్నదంటే నీతి నిజాయితీలకు,నిర్మల పాలనకు తోబుట్టువని చెప్పుకునే ముఖ్య మంత్రి రామారావుగారి సంతకమైన ఆర్డర్లే రద్దయి తల్లక్రిందులవుతుంటే అధికార వార్త అని చెప్పే ధైర్యం ఎట్లా వుంటుంది?

## కాంగ్రెస్ భవనం కృషి.

ఇటీవల అవ్యక్తమైన అనేక కారణాల వల్ల నిద్రాణమైవుండిన కాంగ్రెస్ భవన నిర్మాణకృషిని శ్రీ జనార్దన రెడ్డి పునః ప్రారంభించి చురుగ్గా జరిపిస్తున్నారు. ఈ సందర్భంలో ఆయన ఈ పక్షంలోనే రెండుసార్లు వచ్చిపోయారు; ఈ రోజూ ఆపనిమీదనే నెల్లూరు వచ్చారు. గునపాటి, జె. కె. రెడ్డి ప్రభృతులంతాపక్షా పూర్తిగా సహకరిస్తున్నారు. డబ్బు కొరత వుంది; తంటాలుపడుతున్నారు. ఏమైనా ఇక నిలవదు, త్వరలో పూర్తియై ప్రదాని చేతనే ప్రారంభోత్సవం జరుపుకొంటుందనిపిస్తుంది.

## డాక్టర్ల బదలీలు

నెల్లూరులో పాతుకపోయిన పెక్కుమంది డాక్టర్లకి, పెద్దాస్పత్రిలోని పెద్దతలకాయసైతం బదలీ శ్రీముఖాలు అందాయని, చాలమంది ఉత్తర దక్షిణాలతో హైదరాబాదు పరుగెత్తివున్నారని ట్రంకు రోడ్డులో గోల.

ఎవరి అదృష్టం ఏమయ్యేది ఆకాశవాణి సంక్షేమవార్తల్లో ఏమైనా చెప్తారో ఏమో వింటామా!

# ఎన్టీ ఆర్ వచ్చాడు, పోయాడు

ముఖ్యమంత్రి శ్రీ ఎన్. టి. రామారావు 11 తేదీ మధ్యాహ్నం 3 గంటలకు ముత్తుకూరు వచ్చారు. కార్యక్రమం ప్రకారం ఆయన 12-30 కి వచ్చి 2 గంటలకు వెంకటగిరికి వెళ్ళాలి.

అందువల్లే కాలేజీ, కార్యక్రమాలన్నింటినీ క్షణాలమీద జరిపించేశారు. వెనుకబడిన తరగతుల విద్యార్థుల వసతి గృహం, ఎం ఆర్ ఓ కార్యాలయాలకు శంకుస్థాపించి, గురుకుల పాఠశాల భవనానికి రిబ్బను కత్తిరించారు ముఖ్యమంత్రి. తర్వాత బహిరంగసభ; జనం తండోపతండాలుగా వచ్చారు.

ఈ హడావుడిలో మత్స్యకారులతో సహపంక్తి భోజనం, వెనుకబడిన తరగతుల ప్రతినిధుల సమావేశం సంగతి అందరూ మర్చిపోయారు. దాదాపు 1500 మందికి భోజనం ఏర్పాట్లు చేశారట. పాపం అధికారులు.

కార్యక్రమంలో పాదాభి వందనాలు తప్ప ప్రత్యేక విశేషాలేవీలేవు, ప్రసంగం కూడా అంతే!

## మరణం

మద్రాసు 'పనేరా' యజమానులైన వెంకటకృష్ణారెడ్డి, శ్యామసుందరరెడ్డి సోదరుల జనకుడు అల్లారెడ్డి జానకిరామరెడ్డిగారు (77) కోటలో కాలధర్మం చెందారు. ఆయనకు ధర్మపత్ని, ఐదుగురు కుమారులు, ఒక కుమార్తె వున్నారు.

అల్లారెడ్డి సోదరులకు మా సంతాపం తెలియజేస్తున్నాము.

## నెల్లూరు బజారు

| | |
|---|---|
| మొలగొలుకులు | 1600-00 |
| 2508 | 1380-00 |
| ఐ. ఆర్. 20 | 1380-00 |

## నీటిమట్టం

| | |
|---|---|
| కనిగిరి రిజర్వాయరు | (నీళ్లులేవు) |
| సర్వేపల్లి | 3 . 5 అ. |
| నెల్లూరు చెరువు | 10 . 3 అ. |

★

# నెల్లూరు అనితలో 150 రోజు




ఈ చిత్రంతోబాటు ముద్దులకృష్ణయ్య నూరురోజుల పండుగరీలు చూపబడును.


**PRESTIGE I T I**

( M G M Educational Trust)

RANGANAYAKULA PET NELLORE

Permanently Recognised by Govt. of india

Affiliation No. DGET 6/1/26/84 Dated 31-8-82

Applications are invited from the eligible candidates for admission to the foljowing trades to be commenced from August 1986 session. Fees will be collectod as per the G. O.

1 DRAUGHTSMAN (civil) - 2 years course SSC passed

2 FITTER . 2 years course SSC passed

2 ELECTRICIAN - 2 years course SSC passed

Applications with prospectus can be had from the Institute during office hours. As per the A. P. Educational Institutions Act. (Act. 5 of 1983) this Institute is eligible to call for Applications directly and admit the candidates as per merit.

Rtn. Haji Md. Hyder, Chairman.

M. M. Khan, B.E. (Mech), Principal & Correspondent.




# ప్రపంచస్థాయికి చెందిన టెల్కో వారి కొత్త సాంకేతిక విజ్ఞానం సమర్పిస్తోంది భారతీయ పరిస్థితులకోసం మార్చబడినదిగాక ప్రత్యేకంగా సృష్టించబడిన వాహనాన్ని

### టాటా 407 : తేడా అయిన డిజైన్

ఈ వాహనాన్ని డిజైన్‌చేసే ముందు లారీ సర్వీస్ నడిపేవారిని ప్రశ్నించాం-వారు వాహనంలో కోరుకునేది ఏమిటని? ఆపైన మూల సిద్ధాంతంపై కృషి ప్రారంభించాం. భారతదేశంలో వాహనాలను నడిపేతీరు, రాకాదార్ల అవసరాలు, రోడ్ల స్థితిగతులనుగురించి మా వద్దగల విస్తృతమైన వివరాలన్నింటినీ పునాదిగా చేసుకుని మా కంప్యూటర్‌పై 407 ను డిజైన్ చేశాం.

ఇలాంటి వాటిని కూర్చి, కర్కశమైన పరీక్షలకు గురిచేసాం. ఆ పైన ప్రారంభదశ నుండి మెరిసిపోయే దశవరకు మా కర్మాగారాలలో నిర్మాణాన్ని సాగించాం. చూడండి, ఇదే అది. మీరు కావాలని కోరుకున్నది టాటా 407. మీ మనసులను పూర్తిగా దోచేదిది.

### సాటిలేని సెమి సెమి-ఫార్వర్డ్ డిజైన్

మిగిలిన వాహనాలలో మీకు ఎదురయ్యే సమస్యలకు పరిష్కారంగా ఇంజన్‌ను మామూలుగా గాక ముందుగా అమర్చాం. ఫలితం నిర్వహణ సులభం. మరింతరక్షణతో పాటు నడిపేవారికి హాయి.

### నడపడంలో మరింత హాయి

నడిపేవారి క్యాబిన్‌లో వేడి, చప్పుడు, కంపనం తగ్గేందుకుగాను ఇంజన్ కొద్దిగా వెలుపలగా అమర్చబడింది, ప్రవేశానికి నిడివైన తలుపు. లోపల మరింత విశాలం. డ్రైవర్‌కి వీలుగా అమర్చుకోగల సీట్, నడిపేవారికి అలుపూ, సొలుపూ తక్కువయ్యేలా అమర్చబడిన కంట్రోల్స్. విస్తృతమైన విండ్ స్క్రీన్. చుట్టుప్రక్కలంతా అద్భుతంగా కనిపించేలా డ్రైవర్ యొక్క కిటికీలు, పైనుంచి కిందివరకూ హాయిగా గాలి తగిలేందుకు వీలుగా అమర్చుకోగల ప్రెష్ ఎయిర్ లోవర్స్

### నిర్వహణ సులభం

సెమి సెమి-ఫార్వర్డ్ డిజైన్ వలన ఇంజన్‌పై గల మూత కారులాగానే తెరుచుకుంటుంది గనక డ్రైవర్‌కి ఇంజన్‌ని సులభంగా, నేరుగా చేరే వీలు. దీనివలన సులభమయ్యే రోజువారీ నిర్వహణ పనులు : 1) ఇంజన్ ఆయిల్ 2) రేడియేటర్‌లో నీళ్ళు 3) విండ్‌స్క్రీన్ వాషింగ్ ఫ్లూయిడ్ 4) బ్రేకింగ్ ఫ్లూయిడ్ వీటన్నిటినీ పరిచూసి నింపుకోవడం మరియు ఫ్యాన్ బెల్ట్ బిగించుకోవడం వంటివి.

### టాటా 407 పనితనం : శక్తి అతి ఎక్కువ, ఫ్యూయల్ ఖర్చు అతి తక్కువ

టెల్కో సంప్రదాయానికి తగినట్టుగా, టాటా 4-సిలిండర్ డైరెక్ట్ ఇంజెక్షన్ ఇంజన్‌కి 3200 ఆర్.పి.ఎమ్.లో 65 హెచ్.పి. ని రూపొందించే అత్యధికమైన శక్తి ఐరువుల నిష్పత్తి వుంది. దీనికి అమర్చబడినవి డ్రై-టైప్ సిలెండర్ లైనర్లు మీకు అతి తక్కువ ఫ్యూయల్ ఖర్చుతోపాటు, దివ్యమైన పనితనాన్ని ఇచ్చేందుకుగాను జతకూర్చబడిన ట్రాన్స్‌మిషన్ మరియు ఏక్సిల్ రేష్యోలు, డబుల్ డీక్లచింగ్ తొలగించేందుకుగాను దృఢమైన 5-స్పీడ్ సింక్రోమెష్ గియర్ బాక్స్ నడపడంలో హాయికోసం హైడ్రాలికల్లీ ఆపరేటెడ్ డయాఫ్రేమ్ క్లచ్, తిప్పేందుకున్న పరిధి తక్కువయినందువలన 407 వాహనాన్ని ఎంతో సులభంగా తిప్పివేయవచ్చు-నగరాలలోని ఇరుకు సందులలోకూడా.

### టాటా దృఢత్వం : రోడ్డు ఎలావున్నా లోడ్‌ని ఎత్తేందుకు రెడీ

407 జీవాన్ని, విశ్వసనీయతను పెంచే విశిష్టతలు యింకా వున్నాయి. ప్రెస్ట్ స్టీల్ "సి" ఫ్రేమ్‌పై ఫ్లోర్‌డెక్ ఎక్కించబడింది. క్యాబ్ మరియు హుడ్ యొక్క బాడీ మరింత దృఢంగా నిర్మించబడింది. ముందు, వెనుక ఏక్సిల్స్‌పై హైడ్రాలిక్ డబుల్-యాక్టింగ్ షాక్ ఎబ్సార్బర్లతో కూడిన దృఢమైన సెమీ-ఎలిప్టికల్ లీఫ్ స్ప్రింగులతో సస్పెన్షన్. ఆ ఫలితంగా రోడ్డు ఎలావున్నా, లోడ్ ఎంతయినా హాయిగా నడిచేవీలు.

### ఎక్కువలో ఎక్కువ రక్షణ-డ్రైవర్‌కూ, ప్రజలకు

రక్షణకూ, నిర్వహణకూ సులభంగా వుండేలా బ్రేకింగ్ సిస్టమ్ డిజైన్ చేయబడింది. ముందు వెనుక డ్యుయో-సెర్వోడ్రమ్ బ్రేక్‌లతోను, వీల్‌పై ఒక హ్యాండ్-బ్రేక్‌తోనూ కూడి వ్యాక్యూమ్-ఎసిస్టెడ్ టాండెమ్ మాస్టర్ సిలెండర్‌తో హైడ్రాలిక్ పద్ధతిలో ఆపరేట్ చేయబడుతుంది. నడపడాన్ని అందరికీ సురక్షితం చేసేందుకుగా దీనికి ఎసిమెట్రికల్ హెడ్ ల్యాంప్స్ ఉన్నాయి. ఈ విశిష్టతలన్నిటితోపాటు ముందుగల యాంటీ-రోల్ బార్ టాటా 407 వాహనాన్ని సురక్షితమైన వాహనంగా చేస్తుంది.

### ఎన్నికచేసుకునేలా వీల్ బేస్‌లు

3100 మిల్లిమీటర్ల స్టాండర్డ్ వీల్-బేస్ మరియు 2750 మిల్లిమీటర్ల వీల్-బేస్ ఈ రెండింటినుండి మీరు దేన్నయినా ఎంచుకోవచ్చు. "లోడ్ బాడీ" మరియు ఫ్యాక్టరీలోనే నిర్మింపబడిన "క్యాబ్"తో సంపూర్ణ స్థితిలో ట్రక్ లభిస్తుంది. బస్‌లు, వ్యాన్‌ల కోసం బాడీ వివరణాలు, సిటింగ్ తరహాల పథకాలను మేము సమకూర్చగలం. ఆ ఫలితముగా మీ పనికి, ఆ పని ఏదయినాసరే, ఖచ్చితంగా బాడీ నిర్మించుకోవచ్చు-డెలివరీ వ్యాన్, పిక్-అప్ లేక స్టేషన్ వ్యాగన్, ఏంబ్యులెన్స్, యుటిలిటీ వ్యాన్ లేక మినీ బస్, పోలీస్ లేక పోస్టల్ వ్యాన్, క్యాష్ వ్యాన్ లేక అలా మీ సొంతానికి వ్యాన్ అయినా రూపొందించుకొనేందుకు.

### భారతదేశపు విస్తృతమైన సేవ, విడిభాగాల సౌకర్యం

**టాటా 407: 100% స్వదేశపుతయారీ చిరకాలంనిలిచే నిర్మాణం**

వివరాలకు మమ్మల్ని సంప్రదించండి.

## టెల్కో : ప్రావీణ్యతకు మరోపేరు

డీలర్లు : సేల్స్ అండ్ సర్వీస్

## యం. జి. బ్రదర్సు, నెల్లూరు

కర్నూలు రోడ్డు-ఒంగోలు ఫోన్. 3186 దర్గామిట్ట-నెల్లూరు ఫోన్ : 4976, 6413 నాయుడు బిల్డింగ్స్-చిత్తూరు ఫోన్ : 2686 బుకింగ్ జరుగుచున్నది.

కోచింగ్ ఇండియా

అడ్రస్ మార్పు

(వి.ఆర్. కాలేజి వద్ద, పాత ఎన్.సి.సి. ఆఫీసు ఎదురుగా)

INTERMEDIATE కు శిక్షణ సప్లిమెంటరీ విద్యార్థులకు కూడా శిక్షణ యివ్వబడుతుంది

ENGLISH COURSE

ఇంటర్మీడియట్, డిగ్రీ యూనివర్సిటీ విద్యార్థులకు శిక్షణ ఇవ్వబడును.

జూలై 15 నుంచి క్లాసులు ప్రారంభం.



నిర్మల

డీలక్స్ వక్కపొడి

1.7.86 నుండి 1 కెజి. కొన్నవారు ఒక పెద్ద స్టెయిన్‌లెస్ స్టీలు గ్లాసును మా షాపులోగాని లేదా మా సేల్స్‌మెన్ దగ్గరగాని అడిగితీసుకోండి

నిర్మల నట్ పౌడర్ మ్యానుఫేక్చరింగ్ కంపెని

ట్రంకురోడ్డు - నెల్లూరు


# IN THE COURT OF THE SUBORDINATE JUDGE, KOVUR

E. P. 104/86 N. O. S. 133/84

Nagulakunta Sundararamaiah -Petitioner DH

1. Uribindi Subba Reddy 2. Uribindi Bhaskar Reddy 3. Uribindi Prabhakar Reddy

Respondent J Ds

For realisation of the amount due under the above decree the immoveable properties of items 1 to 4, 6, 7, 10, 12 to 15, 17&20 mentioned in the schedule will be auctioned between 10-30 a. m. & 5-30 p.mon 11-8-1986. in the above court.

SCHEDULE

Nellore registration District, Atmakur Sub Registration, Ananthasagaram Mandala, Uppalapadu Village.

| S. No. | Patta No. | Survey No. | Extent A. C. | Extent in Enjoyment A. C. | Clasification |
|---|---|---|---|---|---|
| 1. | 281 | 68/1 | 0-25 | 0-25 or 0.101 Hec. | Wet |
| 2. | 296 | 69 | 0-46 | 0-46 or 0.186 Hec. | Wet |
| 3. | 121 | 826 | 0-64 | 0-32 or 0,129 Hec. | Wet |

Boundaries of item No. 3:- East: Land of Maramreddy Narasimhulu. South: Land of pinnamreddy Chennaiah West; Channel, North; Land of Mukku Seenaiah.

4. 290 86 0-43 0-21 or 0-085 Hec. Wet

Bouudaries:- East: Land of Uribindi Dasaratha ramiReddy, South: Land of Shaik Kalesha West: Land of Maramreddy Lakshmaiah North: Land of Maramreddy Lakshmaiah and others

Total A1-24 cents or 0.501 Hec. of wet land

Market Value Rs. 6,200/-
Amins Value Rs. 12,400/-

5. 125 30 0-82 0-82 Dry

Givenup as the same was pledged|to SBI Atmakur

6. 125 34/1 0-40 0-40 or 0.162 Hec. Dry

Market Value Rs. 600/-
Amins Value Rs. 1200/-

as per the valuation given by the amin for items 5 to 9 Rs. 16,620/- at the rate of Rs 3000/- per acre.

7. 137 105 2-82 2-82 or 1.128 Hts. Dry

Market Value Rs. 4200/-
Amins Value Rs. 8,460/-

as per the valuation given by the Amin for items 5 to 9 Ac. 5-54 cents Rs. 16,620/- at the rate of Rs. 3,000/- per acre.

8. 119 225 4-65 150 Dry

9. 119 332 2-54 150 ,,

Items 8 and |9 are given up as the same were plegded|to S. B. I. Atmakur.

10. 153 103/2 1-18 0:24 or 0.097 Hec. Dry

Boundaries:- East: Land of Nagulakunta Venketalah, South: Channel, West: Land of Deviraddy Peddi Reddy, North: Poramboku

Market Value Rs. 350/-
Amins Value Rs. 720/-

11. 296 17/1 5-76 1-26 Dry

Given up as the same was pledged to SBI Atmakur

12. 298 16 9-40 1-57 or 0.635 Hec. Dry

Boundaries:- East: Land of Karuati Venkata-Seshaiah, South: River Poramboke, West: Land of Uribindi Ramireddy, North: Land of Pinnam-Reddy Chennaiah. Market Value Rs. 2,350/-

Amins Value Rs. 4710/-

13. 13 2 15-75 1-00 or 0.405 Dry

Boundaries; East: Land of Varikuntapadu, South: Land of Naradesu Narasaiah, West: Land of Naradasu Venkata Narasaiah; North: Land of Uribindi Subba Reddy. Market Value Rs. 1500/-

Amin's Value Rs. 3000/-

14 13 2 15-75 1-70 or 0.708 Hectars Dry

Boundaries: East: Land of Naradasu Narasaiah and others, South: River Poramboke; West: Land of Kambampati Sambaiah, North: Land of Uribindi Subba Reddy. Market Value Rs. 2550/-

Amin's Valve Rs. 5100/-

15 36 102/2 2-57 0-38 or 0.154 Hec Dry

Boundaries: East: Land of Uribindi Bhaskara Reddy. South: Land of Nagulakunta Venkataiah West: Land of Karuati Ramanaiah, North: Poramboke. Market Value Rs- 570/-

Amin's Value Rs. 1000/-

16. 1 29/1 4-22 1-20 Dry

Given up as the same pledged to S.B.I.Atmakur

17. 31 34/2 0-32 0-16 or 0.065 Hectars Dry

Boundar:es: East: Land of Uribindi Rami Reddy South: Land of Valluru Yerukalaiah and others West: Land of Boyapati Venkata Svbbaiah North: Land of Nagulakunta Vengataiah.

Market Value Rs. 240|-
Amin's Value Rs. 480/-

18. 100 138/3 3-13 3-13 Dry

Givenup as the same was pledge to Uppalapadu M.P.C. Society and S.B.I., Atmakur.

19 205 14 1-85 0-89 Dry

Givenup as the same was mortgaged to Srirama Multipurpose Co-operative Society Uppalapadu.

20. 216 38/2-1 1-46 0-36 or 0-146 Hec. Dry

Boundaries: East: Land of Yeddula Ramanaiah, South: Land of Kalluru China Raghava Reddy, West: Land of Nagam Sankaralah and Ademma; North: Channel.

Market Value Rs. 540/-
Amins Value Rs. 1,080/-

**K. SIVAKOTA REDDY,**
Advocate for the Petitioner.


మీ సర్టిఫికేట్లు, డాక్యుమెంట్లు మా ప్రింట్‌లు, పగిరాలకు మీరు ఇచ్చినవెంటనే మా ఆటో జెరాక్సునందు నిమిషానికి 30 కాపీలు తీసి ఇవ్వబడును.

ఆటో జెరాక్సు

రాధాథియేటరు ఎదురు-నెల్లూరు

గ్రామ్స్: జెరాక్సు ఫోన్: 3649



ఇంటిప్లాటు

అమ్మబడును

నెల్లూరు వేదాయపాళెం వెంకటరెడ్డి నగర్‌లో గల రామాలయం వాసుకొని పడమరగా ట్రంకురోడ్డుకు దగ్గరగానున్న 30 అంకణముల ప్లాటు అమ్మబడును.

ఫోన్: 3817



అమ్మకము

విజయమహల్ ప్రక్కన మెయిన్ రోడ్డులోవున్న 16 అంకణముల ఖాళీ స్థలము అమ్మబడును.

వివరములకు :

పి. నారాయణరావు

C/o. క్లాసిక్ రెస్టారెంట్

నెల్లూరు





ONIDA

Neighbours' envy Owners' pride

J. V. C. JAPAN

అథరైజుడు డీలర్స్

సేల్స్ అండ్ సర్వీసు

శ్రీదేవి ఏజెన్సీస్

5, రాయాజీవీధి - నెల్లూరు

ఫోన్ : 5994


జమీన్ రైతు చందా

| | |
|---|---|
| సంవత్సర చందా | 50.00 |
| ఆరునెలలకు | 26.00 |


బలాది లేహ్యం

బలానికి ఆరోగ్యానికి అద్భుతమైనది బలహీనత, గుండెదడ, ఆయాసము బ్లడ్ ప్రెషర్‌ను తగ్గించి శీఘ్రశక్తి, రక్తవృద్ధి, ధాతుపుష్టి కలిగించును. 200 గ్రాముల సీసా రు. 20 లు. మా సర్టిఫైడ్ ఆయుర్వేద ఔషధములు లభించును. అన్ని మందులషాపులలో కొరకును, జనార్దన ఆయుర్వేద ఫార్మసీ, 4/607 ... నెల్లూరు

సింధూరి ★ సింధూరి ★ సింధూరి ★ సింధూరి ★ సింధూరి



చెన్నపట్నంలో చవులూరించే తెలుగింటి భోజనం

రుచులెరిగిన రసజ్ఞ సింహపురీయులకు మా ఆహ్వానం

అమ్మచేతి వంటలోని మాధుర్యం..

శ్రీమతి వడ్డనలోని మురిపెం..

కలగలిపిన మధురానుభూతి

మీకందించడమే మా లక్ష్యం

# హోటల్ సింధూరి

ఏ.సి.

(నాన్ వెజిటేరియన్ రెస్టారెంట్)

5/2 రాజాబత్తర్ స్ట్రీట్ రాజకుమారి థియేటర్ దగ్గర

టి. నగర్ - మద్రాసు - 600017

## మద్రాసుకువస్తే మంచి భోజనానికి

## వెతుకులాటవద్దు - మీరు మెచ్చే నచ్చే తీరులో

## అన్నీ అమురుస్తాం, రండి!

సింధూరి ★ సింధూరి ★ సింధూరి ★ సింధూరి ★ సింధూరి

17/170, ... 524001